# అక్కయ్య అపరాధ పరిశోధన

మా పెద్దక్కయ్యంటే మాయింట్లో అందరికీ భయం. అలాగని మానాన్నకి మా బాబయ్యలకి, మా తాతయ్యకి అనుకునేరు. అలా కాదు, మాయింట్లోవున్న పిల్లలందరికీను. ఎందుచేతంటే మా అక్కయ్య మేము (అంటే పిల్లలం) ఏమైనా తప్పుపనులుచేస్తే తను శిక్షిస్తుంది. రాత్రిళ్లు 9 గంటలవరకూ అందరూ చదివి తీరవలసిందే. తను 'మేష్టారి' లాగా మధ్యమధ్యవచ్చి చదువుతున్నామో లేక బాతాఖానీ వేస్తున్నామో చూస్తూంటుంది. కునికిపాట్లు పడుతూంటే ఒకసారి హెచ్చరించి పైకి గట్టిగా చదవమంటుంది. మాకందరికీ లెక్కలిచ్చి చేయమంటుంది. తప్పులుంటే దిద్దుతుంది. మాకు ఇంగ్లీషు అక్షరాలు నేర్పుతుంది. మేముకూడా ఎంతో ఆసక్తితో, ఉత్సాహంతో నేర్చుకొంటాము!

తప్పుపనులుచేస్తేను లేక చదవకుండావుంటేను నాలుగు మొట్టికాయలేస్తుంది గాని, చదువుకుంటే కొనుక్కోడానికి డబ్బులిస్తుంది. అందుచేత మేమందరమూ శ్రద్ధగాచదువుతాము. బట్టలు మాపుకోకూడదంటుంది. అంతే! ఆజ్ఞ శిరసావహిస్తాము. సాయంకాలం ఆడుకోమంటుంది. వారానికో, పదిహేను రోజులకో మమ్మల్నందరినీ 'సినిమా'కి తీసుకవెళ్తుంది. మాకు కథంతా బోధపరుస్తుంది. 'సినిమా'లలో మంచి చెడ్డలుంటాయనీ, మనం చెడుగుని వదలిపెట్టి, మంచిని మాత్రమే తీసుకోవాలని చెప్తుంది. ఎలాగంటే గులాబీచెట్టుని పువ్వులుంటాయి. ముళ్ళుంటాయి. మనము ముళ్ళను ముట్టకోకుండా పువ్వులను మాత్రమే తిసికొంటాం. అలాగే మంచిని తీసుకొని చెడుగుని విసర్జించాలంటుంది. చెడు స్నేహాలు చేయవద్దు అని అంటుంది.

## 2

బావ మదరాసునుంచి 'క్రిస్టమస్' సెలవలకి వస్తానని వుత్తరం వ్రాశాడు. ఆవేళ మెయిలులో బావ

రమేశ్ కుమార్

వస్తాడని తెలిసింది. మా పెద్దక్కయ్య తన గది చాలా నీటుగా వుంచింది. ఆ వేళే పూర్తిచేసిన 'కర్టెను' గుమ్మానికి కట్టింది. మాలో "సూర్యం" కాస్త పెంకిఘట్టం. వాడు "ఆకలేస్తోంది. కొనుక్కోడానికి డబ్బులియ్యి" అని అక్కయ్యను అడిగేడు. అక్కయ్య బావ వస్తాడని సంతోషంలో వుంది. వెంటనే పెట్టె తెరచింది. కాని, చిల్లర లేదు. అందుచేత "తరువాత యిస్తాను. యిప్పుడు చిల్లరలేదు" అంది. మావాడు కాసేపు మారాం పెట్టేడు. కాని లాభంలేకపోయింది. మేమందరమూ వాణ్ణి వూరుకోమన్నాము. కాని వాడు వూరుకోలేదు. మా వాడికి 'ఒక్కటి' తక్కువ గాని, లేకపోతే "ఆంజనేయు"లంతటివాడు. వాడు చిత్తుకాగితాలు, ఇసక తీసుకవచ్చి కిటికీలోనుంచి అక్కయ్య గదిలో వేశాడు. అక్కయ్య అప్పుడే గదిలోకి వస్తోంది. వాడిని చూసింది. వెంటనే వాడిని పట్టుకొని, నాలుగు తగలనిచ్చింది. వాడు అసలే వుడుకుమోతు. అంచేత అక్కయ్యను పట్టుకొని తిట్టడం మొదలెట్టాడు. బావ వస్తాడని తనగది శుభ్రపరచుకొంటే వీడు డబ్బులివ్వనంత మాత్రాన తుక్కుపోశాడు. తను కోపంతో కొట్టింది. వాడు వూరుకోక తిట్టాడు. వెంటనే కోపంతో అక్కయ్య వాడిని మరింత గట్టిగా కొట్టింది. మా వాడు దాకలాగా నోరుపెట్టుకొని యింక రాగాలాపన మొదలెట్టాడు, యింటిపెంకులెగిరిపోయేటట్టు. వీడిరాగము వంటింట్లోవున్న అమ్మకి వినిపించింది. అన్నం కలియబెడుతున్నదల్లా ఆ గరిటతోనేవచ్చింది, ఏదో కొంప మునిగిపోయినట్టు. అమ్మని చూడగానే వాడు గొంతు మరింత పెద్దది

# ★ అక్కయ్య అపరాధ పరిశోధన ★

చేశాడు. కుర్రవాళ్లుగదూ, ఏదో పెంకితనం చేస్తారు, నాలుగు తింటారు. దీనికి పెద్ద రాద్ధాంతం ఏమిటి? అమ్మ "ఏం జరిగింది" అని అడిగింది. మా సూర్యం ఏడుస్తూ, నేలమీదపడి దొర్లుతున్నాడు. అక్క జరిగింది సవిస్తరంగా చెప్పింది అమ్మకి. అక్క సంగతి అమ్మకి తెలుసును కాబట్టి "ఓస్ ఇంతేనా! ఊరుకోమ్మా, నేను డబ్బు లిస్తా నన్నానుగా" అని ఊరడించి వెళ్లిపోయింది వంటింట్లోకి. పాపం! అక్కయ్యకి జాలివేసి, మనసు కరిగి పెట్లోంచి అర్థరూపాయి తీసి వాడికిస్తూ "ఇవాళ మీరు నలుగురూ హోటలుకుపోయి దోశలు తినండి" అంది. మా సూర్యం మొహం చేటంతయింది. వెంటనే చొక్కాతో కళ్లు తుడుచుకున్నాడు. మాకేసి ఒకసారి చూసి తనవెంట రమ్మన్నాడు హోటలుకు. వాడు ముందు "కథానాయకుడి"లాగా నడుస్తుంటే మేము వాడివెనకాల వెళ్లాం సంతోషంగా. అక్క వాడి అమాయకత్వం చూసి నవ్వుకుంది. తను మళ్లీ గది శుభ్రపరచటంలో నిమగ్నురాలైంది.

మెయిల్లో బావగారు వచ్చారు. ఆయన వస్తూనే మమ్మల్ని పలకరించారు. కూలివాడు పెట్టె, బెడ్డింగ్ మోసుకొచ్చి అక్క గదిలో పడేశాడొకమూల. తరువాత బావగారు 'బిస్కట్లు, చాక్లెట్లు, రకరకాల ఆడుకునే బొమ్మలూ' పెట్లోంచి తీసి మా కిమ్మని అక్క కిచ్చారు. తరువాత అక్క మాకందరికీ అవి యిచ్చింది. "ఒరే! లక్కీఛాన్సు అంటే మనదేరా. ఇవ్వాళ సాయంకాలం దోశలు తిన్నాం. ఇప్పుడు బిస్కట్లూ, చాక్లెట్లూ ఎంచక్కా ఆడుకొందికి బొమ్మలూ, హాయ్, హాయ్" అంటున్నాడు సూర్యం సంతోషంతో. అప్పుడు మేము అనుకొన్నాము: "అక్కయ్య, బావ ఇద్దరూ మంచివాళ్లేనని." అక్కకి సూర్యం అల్లరిపిల్లకాయ అని తెలుసు కాబట్టి తనే సమానంగా అందరికీ బొమ్మలూ, అవీ పంచి యిచ్చింది. సూర్యానికి మంచివి వొచ్చాయో, ఏమిటో వాడు మరి నోరెత్తలేదు. అక్కయ్య యిచ్చినవే సంతోషంగా పుచ్చుకున్నాడు. మిగతా వాళ్లు సరేసరి! వాళ్లు వుత్త అమాయకులు! వాళ్ళకా మదరాసు వింత బొమ్మలు ఇవ్వటంతో వుబ్బి, తబ్బిబ్బయ్యారు!!! "మీ కోసం వేడినీళ్ళు కాచాను నీళ్లు పోసుకోండి" అంటూ తువ్వాలు, సబ్బుపెట్టె తీసుకొని అక్కయ్య బాత్‌రూమ్‌కి దారితీసింది.

## 3

ఆరోజుల్లో పటికబెల్లం చాలా ఖరీదు. అదీకాకుండా విరివిగాకూడా దొరికేది కాదు. అక్కయ్య కూతురికి పాలల్లోకి అని ఒక పౌను పటికబెల్లం తెప్పించింది. అందులో అర పౌను గుండగా కొట్టి ఒక సీసాలో వేసింది. మిగతా అరపౌను పటికబెల్లం ముక్కలూ మరో సీసాలో వేసి, రెండూ తనగదిలో బల్లమీద పెట్టింది మధ్యాహ్నం రెండు గంటలకి. తరువాత గదితలుపులు దగ్గరగా వేసి, మామూలుగా సావిట్లోకి వచ్చేసింది. మళ్ళీ అక్క తన గదిలోకి నాలుగున్నరకల్లా వెళ్లి చూస్తే ఏముంది? తను రెండు గంటలకి బల్లమీద పెట్టిన అర పౌను పటికబెల్లంముక్కలూ, అర పౌను పటికబెల్లం గుండా రవంత కూడా కనిపించలేదు. అక్క ఒక్కసారిగా నిర్ఘాంతపోయింది. అసలే పటికబెల్లం దొరకనిరోజులు. డాక్టరు పటికబెల్లమే పాలల్లో వేయమని చెప్పారు. దొరుకుతుందో, దొరకదో? ఒక్కసారిగా ఆశ్చర్యం కోపం వచ్చాయి అక్కకి. ఎవరు కాజేశారో తెలుసుకోవాలి అనుకుంది. పిల్లలు తీసారా, అంటే వాళ్లయితే ఒక చిన్న ముక్క లేకపోతే పెద్ద ముక్క తీసుకుంటారు. కాని పౌను పౌనూ వాళ్లకెందుకు? అందుచేత పిల్లలు తియ్యలేదని నిర్ధారణ చేసుకొంది...కాదు, కాదు ...నిర్ధారణ చేసికోలేదు. ఊరికినే తనలో తాను ప్రశ్నించుకొని తాత్కాలికంగా సమాధానపరచుకొంది. ఇక దాసిది తీసిందా అంటే అదింకా పనిచెయ్యటానికే రాలేదు. ఆవేళ అది అదృష్టవశాత్తు 5 గంటలకు వచ్చింది. లేకపోతే ఈ నేరం దానిమీదే మోపబడేదేమో? దాసీదానికి ఈ పటికబెల్లంతో సంబంధం లేదనడం నిర్వివాదాంశం! ఐతే ఎవరు తీసివుండాలి? లేక ఎవరు తినివుండాలి? పౌను పటికబెల్లం ఒక్కడు గాని, ఇద్దరు గాని తినడం అసంభవం! పిల్లలు తీసివుంటారు లేక తిని వుంటారు అని అక్కయ్య ఇప్పుడు నిర్ధారణ చేసికొంది.

పిల్లల్ని ఒక్కొక్కరినే పేరుపెట్టి పిలిచి, తన గదిలోకి తీసికెళ్ళి

నయానా, భయానా అడిగింది. ఎవరూ జవాబు చెప్పలేదు. "మేము తియ్యలేదు, అంటే మేము తియ్యలేదు" అన్నారు. అక్కయ్య అనుకుంది: "ఒకవేళ వీళ్ళు నలుగురూ తినేసి, తోడుదొంగల్లాగా కూడబలుక్కొని తియ్యలేదు అని చెప్తున్నారా?" అని. కాని 'చిట్టి' ఎప్పుడూ నిజమే పలుకుతుంది. మిగతావాళ్ళు అంటే సుబ్బిగాడూ, రావిగాడు-వీళ్ళు కూడా ఈకోవకు చెందినవాళ్ళే. అబద్ధం చెప్పడం తెలియని అమాయకులు! వీరుముగ్గురూ పోతే ఇహ మిగిలినవాడు "మొండి, శిఖండి" సూర్యంగాడు. వాడు అక్కయ్య అడుగుతున్నప్పుడే బెదురుచూపులు చూస్తున్నాడు. మాటలు తడబడుతున్నాడు. తనొక డిటెక్టివ్‌లాగా ప్రశ్నలు వేసికొని, సమాధానపరచుకొని, దొంగ ఎవరో తెలుసుకొంది! మరి, 'డిటెక్టివ్'లు ముందుగానే దొంగ ఎవరో చెప్పివేయరుగా, అట్లానే అక్కయ్య కూడా చెప్పలేదు! ఏమో' ఏం పరిశోధన చేస్తోందో 'ఫలానా వాడు దొంగ' అని ప్రత్యక్షంగా నిరూపించడానికి.

## 4

అక్కయ్య దొంగచేత 'తనే పటికబెల్లం తీశానని' చెప్పించాలనుకొంది. రాత్రి ఏడుగంటలకి పిల్లలందరూ వంటింటి ప్రక్కనున్న నడవలో కూర్చున్నారు భోజనాలకి. నడవకెదురుగా నున్న తలుపు తీస్తే పెద్దపెరడు కనిపిస్తుంది. అది ఒక పెద్ద అరణ్యంలాగా కపిస్తుంది రాత్రిళ్లు. ఎందుచేతంటే దానినిండా రకరకాల చెట్లున్నాయి. అదేకాని పట్టపగలు చూస్తే ఎంతో అందంగా సుందరంగా కనిపిస్తుంది. రాత్రిఅయితే పెద్దవాళ్లకే భయంవేస్తుంది. అటువంటిది పిల్లలకు భయంవేయదమొక లెఖ్ఖా! ప్రతిరోజూ భోజనాలు వడ్డించి "అన్నాలు తినడానికి రావాలి, వడ్డించేశాను," అని వంటావిడ సుబ్బమ్మగారు పెట్టే గావుకేకకి పిల్లలందరూ కిక్కురుమనకుండా వచ్చి భోంచేసి వెళ్ళిపోయేవారు. కాని ఇవ్వాళ ఖాళీ కంచాలు ముందుండడానికి కారణమేమిటో ఆ పసిహృదయాలకి తెలియలేదు. అక్కయ్య కాస్త 'విభూది బూడిద' చేతిలోకి తీసికొని, 'మంత్రకత్తె' లాగా ఏదో మంత్రించి, ఆ బూడిద సుబ్బమ్మగారికిస్తూ "ఏమండోయ్! దీనిని అన్నంలో కలిపి మరీ వడ్డించండి వీళ్ళకి. ఈ అన్నం తిన్నవాళ్ళలో ఎవడు పటిక బెల్లం దొంగో వాడిలో ప్రవేశిస్తుంది 'ఎర్రమారికమ్మ.' దాంతో దొంగ ఎవరో తెలిసిపోతుంది" అంది. సూర్యం కాస్త గాభరాపడుతూనే వున్నాడు. కాని, వా డెందుచేతో నిబ్బరంగానే వున్నాడని చెప్పాలి! బహుశా వాడి వుద్దేశ్యం 'విభూది బూడిదకలిపిన అన్నం తిన్నంతమాత్రాన 'ఎర్రమారికమ్మ' తనలో ప్రవేశిస్తుందా? అని అనుకొన్నాడు. అన్నం వడ్డించేరు. తినడానికి ఉపక్రమిస్తున్నారు పిల్లలు. ఇంతలో అక్కయ్య హఠాత్తుగా పెరటి తలుపు తీసింది. ఘోరారణ్యదృశ్యం కనిపిస్తోంది ఎదుట. దానికితోడు ఆవేళ అమావాస్య రాత్రి. అంచేత చిట్టచీకటిగా వుంది. అదీకాక కీచురాళ్లు చేసే గోల, కప్పల బెకబెక [illegible] ఆ వాతావరణాన్ని మరింత భీకరం చేస్తున్నాయి. అప్పుడు అక్క గంభీరమైన గొంతుతో "రా! ఎర్రమారికమ్మా రా! ఆదిశక్తి రా! మహాంకాళీ రా! పటికబెల్లం కాజేసిన దొంగని ఆవరించు" అంది. పిల్లకాయలు ఏడవడం మొదలుపెట్టారు. సూర్యం తప్ప మిగతా ముగ్గురూ "మేము తియ్యలేదు. తలుపు మూసెయ్యి" అని గోలపెడుతూ ఒకటే ఏడుపు. పాపం! సూర్యం వణికిపోతూ, "నేనే తీశానక్కయ్యా! తలుపు మూసెయ్యి!" అన్నాడు జీరపోయిన గొంతుకతో. అక్కయ్య తలుపులు మూసేసింది. వాడిని చూడగానే జాలి పుట్టిందో, ఏమిటో వాడిని బుజ్జగిస్తూ, కూపీ లాగడానికి "ఫరవేలేదులే, తీస్తే తీశావు గాని, అదంతా ఏం చేశావో చెప్పు?" అని అడిగింది. వాడు కళ్లు నులుపుకుంటూ, "అదంతా నేనే తీశాను. నీవు మొన్న నాకిచ్చిన చాక్లెట్ల డబ్బాలో పోశాను. నా స్నేహితులకి కొంచెం పెట్టి, నేను కొంచెం తిన్నాను. ఆ డబ్బా ఇనప్పెట్టెకింద వుంది. వెళ్ళి తీసుకో" అన్నాడు, కాస్త తేరుకొంటూ; అక్కయ్య తననింకేమీ అనదనే ధీమాతో. అక్కయ్య వెంటనే వెళ్ళి ఆ చాక్లెట్లడబ్బా తీసుకొచ్చి చూసింది. దాంట్లోనే గుండంతా వుంది, కాని ముక్కలుమాత్రం కొద్దిగా తరిగాయి. ఇంతా చేస్తే వాడు పంచిపెట్టింది-తిన్నది మొత్తం వుంటే 5 లేక 6 తులాల కన్నా ఎక్కువ వుండదు. పాపం! వాడు రోజూ తిందామనే వుద్దేశ్యంతోనే ఏమో అదంతా దాచాడు.

# హాతిమ్ ఔదార్యం

**రేవతి**

ఒకప్పుడు అరబ్ దేశములో 'హాతిమ్' అను రాజు ఉండెను. అతడు మిక్కిలి ఉదార స్వభావుడు, దయార్ద్రహృదయుడు. అందుచే, హాతిమ్‌యొక్క పేరు దేశమంతటను వ్యాపించెను. కాని ఆయనకు నౌఫల్ రాజుమాత్రము శత్రువుగా నుండెను.

ఒకసారి నౌఫల్ హాతిమ్‌పై దండెత్తి వచ్చెను. అప్పుడు హాతిమ్ "యుద్ధము చేయుటవలన జననష్టము, ధననష్టమే కాని, లాభము కొద్దియైనను లేదు" అని బాగుగా ఆలోచించి, రాజ్యము విడచి అడవులకు వెళ్లెను. అచ్చట ఒక గుహలో నివాసమేర్పరచుకొని, కాలక్షేపము చేయుచుండెను. నౌఫల్ హాతిమ్ రాజ్యమాక్రమించుకొనెను. ఆతని యొక్క దూతలు, హాతిమ్‌రాజ్యము విడచివెళ్ళిన సంగతి చెప్పిరి. అది విని, నౌఫల్ "హాతిమ్‌ను పట్టి అప్పగించినవారికి ఐదు వందల మొహరీలు బహుమతి నిచ్చెదను" అని ప్రకటించెను. ఈ ప్రకటన విని, అనేకమంది హాతిమ్‌ను వెదకుటకు బయలుదేరిరి.

హాతిమ్ నివసించుచున్న గుహా సమీపమున ఇద్దరు వృద్ధదంపతులు కట్టెలు కొట్టుకొని సేదదీర్చుకొనుటకు కూర్చుండిరి.

వృద్ధురాలు: "మనము ఈ విధముగా కట్టెలు కొట్టుకొని జీవించుచుంటిమికదా! మన జీవితమంతయు కష్టములపాలైనది. ఈసమయములో హాతిమ్ మనకు దొరికినట్లయిన, రాజున కప్పగించి ఐదు వందల మొహరీలు బహుమతి పొందెదము. దానితో మన కష్టములు తొలగి, సుఖమగు జీవితముగడుపవచ్చును"

ఇది విని భర్త కోపముతో, "ఛీ, పాపాత్మురాలా! నీకున్న దానితో తృప్తిపడుము. ఇతరులకు కీడు కోరుట పాపము. హాతిమ్‌ను పట్టి రాజున కప్పగించుటకు, ఆతడు

## ★ అక్కయ్య అపరాధ పరిశోధన ★

అక్కయ్య ఇవన్నీ ఊహించుకొంది. అక్కయ్య తెలివైందికాబట్టే కుర్రవాళ్ళను కొట్టక, తిట్టక ఎవరు దొంగో తెలుసుకుంది. ఇదీ మొత్తం మీద "అక్కయ్య అపరాధ పరిశోధన." సూర్యానికి నిండా పదేళ్లు లేకపోయినా వాడు పదితలలు గలిగిన "రావణాసురుడి"వంటివాడు. ఆనాడు శ్రీరాముడు రావణుని లోకకంటకుడని హతమార్చేడు. ఈనాడు అక్కయ్య సూర్యం తప్పపని చేశాడని వాడి నేమీ చేయకుండానే వాడిలో వొక విధమైన మార్పును తీసుకొచ్చింది.

చిన్ని అడిగింది, "ఏమే పెద్దమ్మాయ్! సూర్యం తీశాడని నీకెలా తెలిసిందే?" అని. "సూర్యం ఇంట్లో ఏంచేసినా ఎదురింటి వాళ్ళబ్బాయికీ పక్కింటివాళ్ళబ్బాయికీ, దొంగతనంగా తీసికెళ్ళి పెడుతుంటాడు. నేను వెళ్ళి వాళ్ళను కనుక్కొంటే వాళ్ళకి సూర్యం పటికబెల్లం ముక్కలు ఒక రంగులపెట్టెతో తీసుకొచ్చి, కొద్దిగా పెట్టేడని చెప్పారు. వెంటనే దొంగ దొరికాడు! కాని నావుద్దేశ్యం వాడిచేతనే చెప్పించాలని. చూశావా, మరి వాడిచేతనే చెప్పించాను!" అంది అక్కయ్య చిరునవ్వుతో. ★

### తేడాలు

బీరువాలో బిస్కట్ల సీసా అందక అవస్థపడుతున్నాడు బాబురావు.

"అందని దానికోసం ఎందుకలా తిప్పలు పడతావు? నోట్లో నాలికలేదూ? అని కోప్పడింది వాళ్లమ్మ.

"ఉందమ్మా. అయితే నాలిక కన్న చెయ్యి పొడుగుగా? అందుకని..." అన్నాడు బాబురావు.